## మద్రాసు క్రైస్తవ కళాశాల (స్వయం ప్రతిపత్తి)

తెలుగు శాఖ

తాంబరం, చెన్నై - 600059

తెలుగు శాఖ & ఆంధ్ర భాషాభిరంజని సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న

# అంతర్జాతీయ అంతర్జాల వెబినార్

## అంశం : తెలుగు, కన్నడ భాషల్లో కాలజ్ఞానులు, అవధూతలు, సిద్ధులు

ఫిబ్రవరి 10 & 11, 2022

సమాపన సభ : 11.02.2022 సాయంత్రం 4:30 గం॥

అధ్యక్షులు : డా॥ శ్రీపురం యజ్ఞశేఖర్,
శాఖాధ్యక్షులు, భాషల శాఖ.

ప్రారంభ ఉపన్యాసం : ఆచార్య డి. బాల సుబ్రమణ్యం,
డీన్ & ప్రిన్సిపాల్, శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపురము

ముఖ్య ఉపన్యాసం : ఆచార్య డి. మునిరత్నం నాయుడు
ప్రాజెక్ట్ డైరెక్టర్, సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్, నెల్లూరు

ఆత్మీయ అతిథులు : డా॥ తొట్టెంపూడి శ్రీ గణేష్, జర్మనీ
శ్రీమతి. చదలవాడ ఉదయ శ్రీ, మలేషియా


కీలకోపన్యాసం : ఆచార్య రహమత్ తరికెరె
విశ్రాంత ఆచార్యులు, కన్నడ విశ్వవిద్యాలయం, హంపీ, కర్నాటక

గౌరవ అతిథులు : ఆచార్య వి. పళని
ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం

డా॥ తరపట్ల సత్యనారాయణ
ఆదికవి నన్నయ విశ్వవిద్యాయలం, రాజమహేంద్రవరం.

డా॥ గీతా వసంత
సహాయాచార్యులు, కన్నడ శాఖ తుంకూర్ విశ్వవిద్యాయలం, కర్నాటక

వందన సమర్పణ : ప్రొ. జ్యోతి సలోమి
సహాయ ఆచార్యులు మద్రాసు క్రైస్తవ కళాశాల




First Row : Pranabananda, Bholagiri, Jagat Bandhu, Vijay Krishna Goswami, Gour Deb(Babamani), Shyamacharan Lahiri, Guru Prasanna, Dayananda Saraswati, Ram Thakur
Sec Row : Tukaram, Bramhananda Saraswati, Aurovindo, Shirdi's Sai Baba, Balananda, Vivekananda, Bhaskarananda, Santdasji, Deoraha Baba, Maharshi Raman
Third Row : Vishuddhananda Saraswati, Sree Jiv Goswami, Ramdas Kathiababa, Kabir, Bamdeb, Sri Ramkrishna, Baba Lokenath, Ramprasad, Dadu Dayal, Nigamananda, Haridas
Fourth Row : Gautam Buddha, Sree Chaitanya, Tulsidas, Ramanuja, Shankaracharya, Totapuri, Tailanga Swami, Gorakhnath, Mahavir, Thyagraja, Guru Nanak

# మద్రాసు క్రైస్తవ కళాశాల

స్థాపన : 1837

(Autonomous) Reaccredited with "A" Grade by NAAC, UGC-CPE

తాంబరం, చెన్నై - 600059.


తెలుగు విభాగం, ఆంధ్ర భాషాభిరంజని సంఘము సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న

" అంతర్జాతీయ అంతర్జాల సదస్సు"

## అంశం : "తెలుగు కన్నడ భాషల్లో కాల జ్ఞానులు, అవధూతలు, సిద్ధులు"

తేది ॥ ఫిబ్రవరి 10-11 ; 2022

### రెండవ సదస్సు

సమయం మ॥ గం॥ 12:30 - మ॥ 1:30 ని॥లకు

**అధ్యక్షులు :** డా॥ నగిలి సుధారాణి
ప్రముఖ రచయిత్రి, పరిశోధకులు, హైదరాబాదు.

**పత్రసమర్పకులు అంశాలు :**

1. శ్రీ వెంకట స్వామి పరిశోధక విద్యార్థి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతి
అద్వైత వేదాంతి శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి.

2. డా॥ వి కృష్ణవేణి పద్మావతి మహిళా డిగ్రీ & పీజీ కళాశాల, తిరుపతి
అవధూత శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ చరితం

3. డా॥ వీ.కేటీ. మహాలక్ష్మి తెలుగు ఉపన్యాసకులు,
ప్రభుత్వ మహిళా కళాశాల, విశాఖపట్నం
శ్రీ మేకల పాటి గురుదేవుల పావన చరితం.


4. శ్రీ [illegible] పాధ్యాయ విద్యాశిక్షణ కళాశాల, తెలంగాణ
[illegible]

5. శ్రీమతి డి.కనకమహాలక్ష్మి తెలుగు ఉపన్యాసకులు, చిట్టూరి ఇంద్రయ్య మెమోరియల్ ప్రభుత్వ కళాశాల
శ్రీ భగవాన్ రమణ మహర్షి జీవితం-బోధనలు

[illegible] పురపాలక ఉన్నత పాఠశాల,
తెనాలి.
అవధూత నాదానంద నిర్దేశిత గమ్యం శంబల-దర్శనం.

**నిర్వహణ :** తుమ్మలపల్లి సోమశేఖర్ పరిశోధక విద్యార్థి, మద్రాసు క్రైస్తవ కళాశాల.

**వేదిక : జూమ్** https://us02web.zoom.us/j/83517107585?pwd=UHpiK0hOc2lZdktpZnR5WEpCRlpsdz09#success


10:59
23%
+91 94909 61110
10 February, 2:57 pm
REC
Thummaalapalli Somase...
Dr.Sudha Rani
Cherukuri Gayathri
D.Kanaka mahalakshmi

# Transaction Successful

05:43 pm on 29 Dec 2021

Paid to



Kannada భాషలలో అవధూతలు సెమినార్ Telugu

9652241261

₹300

Banking Name : Botladunduru Venkata

Transfer Details

Send Again View History Share Receipt

Contact PhonePe Support

Powered by

UPI UNIFIED PAYMENTS INTERFACE YES BANK

# MADRAS CHRISITIAN COLLEGE

## CERTIFICATE

This is to certify that D. Kanaka Mahalakshmi, Lecturer in Telugu, from the Institution SCIM GDC, Tanuku, Title of The Paper : "Bhagavan Ramana Maharshi Jeevitamu - Bodhanalu" Participated and presented a paper successfully in the International Webinar on "Kalagnanulu, Avadhuthalu & Siddhulu In Telugu & Kannada Languages" on 10 & 11 February 2022, organised by the Department of Languages,Madras Christian College, East Tambaram, Chennai, TN

Mr. A. Muniraja
Seminar Co-convener

Dr.S. Yagna Sekhar
Seminar Convener

Dr. P. Wilson
Principal

Made for free with Certify'em

దారపురెడ్డి కనకమహాలక్ష్మి
తెలుగు అధ్యాపకురాలు
శ్రీ చిట్టూరి ఇంద్రయ్య మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల
తణుకు, ప.గో.జిల్లా.
చరవాణి : 8639251531
kanaka84maha@gmail.com

# భగవాన్ రమణ మహర్షి జీవితము - బోధనలు

అనాదిగా భారతదేశం ఆధ్యాత్మికంగా ఎంతో మంది మహర్షులను, యోగులను ప్రపంచానికి అందించింది. ప్రాచీన కాలం నుండి, ఆధునిక కాలం వరకూ ఎంతో మంది ఆధ్యాత్మిక గురువులు ప్రభవించినా అరుదైన అద్వైతవాణి శ్రీ భగవాన్ రమణ మహర్షి, చాలా వరకూ మౌనంగా ఉంటూ తన జీవితాన్నే ఉపదేశంగా అందించి అవసరమైనప్పుడు అన్వేషకులకు “నిన్ను నీవు తెలుసుకో”, “నేనెవరు” అనే అమూల్యమైన బోధనలు అందించిన వారు శ్రీ రమణులు. ఈయనను అనుసరించిన ప్రముఖులు ప్రపంచంలో నలుచెరగులా ఉన్నారు.

దక్షిణభారతదేశంలో తమిళనాడులోని మధుర కు 20 కిలోమీటర్ల దూరంలో తిరుచ్చాలి గ్రామంలో అలగమ్మ, సుందరామయ్యర్ దంపతులకు ది. 30.12.1879 వ తేదీన ద్వితీయ సంతానంగా ఒక కుమారుడు జన్మించాడు. అతనికి వెంకట్రామన్ అనే పేరు పెట్టారు. ఈ వెంకట్రామన్ కి చదువు తక్కువ. ఎక్కువగా ఆటలు ఆడేవాడు. నిద్ర కూడా ఎక్కువే. వెంకట్రామన్ 16వ సంవత్సరంలో అడుగుపెట్టినప్పుడు ఆయన తండ్రి మరణించారు. పేద కుటుంబం కావడంతో కుటుంబ పోషణ కష్టం అయ్యింది. తల్లి అలగమ్మ ఇద్దరు మగ పిల్లలను మరిది వద్దకు పంపించింది. వెంకట్రామన్, ఆడపిల్ల, తల్లి వద్దే ఉన్నారు. వెంకట్రామన్ ప్రాథమిక విద్య స్వగ్రామంలో పూర్తి చేసి, మధుర వెళ్లి, అన్నతో పాటు మిషన్ హైస్కూల్లో చేరాడు.

1895లో వెంకట్రామన్ ఐదవ ఫారం చదువుతున్నపుడు తిరుచ్చి గ్రామ నివాసి రామస్వామి అయ్యర్ మధురలో కనిపించినప్పుడు మీరు ఎక్కడి నుండి వస్తున్నారు అని అడుగగా, అరుణాచలం నుంచి అని సమాధానం ఇచ్చారు. అరుణాచలం అనే పేరు వినగానే బాల వెంకట్రామన్ అంతులేని ఆనందంలో మునిగిపోయాడు. అరుణాచలం ఎక్కడ ఉందని వెంకట్రామన్ అడుగగా తిరువన్నామలై పేరు వినలేదా అదే అరుణాచలం అనే సమాధానం ఇచ్చాడు. ఆ క్షణం నుండి అరుణాచలం అనే పదం ఆయనకు ఒక మంత్రంగా మారిపోయింది. కొన్ని రోజుల తర్వాత పినతండ్రి సుబ్బయ్యర్ “పెరియ పురాణం” అనే గ్రంథం ఇచ్చి చదవమన్నారు. ఆ గ్రంథం నాయనార్లు అనే శివభక్తుల జీవితాలతో కూడిన పుస్తకం. ఆ గ్రంథం చదివి అందులోని మహాత్ముల వైరాగ్యం, జ్ఞానంతో ఎంతో ప్రభావితం అయ్యాడు. 1896 జులై నెలలో ఇంట్లో తనొక్కడే ఉన్న సమయంలో తాను చనిపోతున్నాననే భయంతో అంతర్ముఖం అయినప్పుడు కలిగిన మృత్యు అనుభవంతో “దేహానికి మరణం ఉంటుంది కానీ “నేను ఉన్నాను” అనేది దేహానికి అతీతంగా చిద్వస్తువుగా ఉన్నట్లు గ్రహించారు. అద్భుతమైన ఈ అనుభవం కలిగిన తరువాత వెంకట్రామన్ లోని మమకార బంధాలన్నీ విడిపోయాయి. ప్రాపంచిక విషయాలపై ఆశ, కోరిక, ప్రయత్నం, ఏమీ లేకుండా పోయాయి. ముందు చెప్పుకున్నట్లు అరుణాచలం గురించి కూడా తెలుసుకోవడంతో 16 సంవత్సరాల వెంకట్రామన్ ఇల్లు విడిచి, ఎవరికీ చెప్పకుండా ఎంతో కష్టపడి తిరువన్నామ్మలై చేరుకున్నారు. ఆ క్షణం నుంచి గురువైనా, తండ్రి అయినా అన్నీ అరుణాచలేశ్వరుడే ఆయనకు. అరుణాచలంలో శివ దర్శనం చేసుకొని, ఆలయ పరిసరాలలోని పాతళ లింగ గుహల లోపల ఎంతోకాలం అచ్చట సమాధిస్థితిలో ఉండిపోయారు. స్వామి పరిస్థితి చూసి కొందరు భక్తులు ఆయనను సంరక్షించి గురుమూర్తి అనే మఠంలో ఉంచారు. తరువాత తల్లికి ఈ విషయం తెలిసి, ఆయనను తీసుకువెళ్లడానికిరాగా, తిరిగి వెళ్ళడానికి నిరాకరించి, “ఏది ఎలా జరగాలో అట్లానే జరుగుతుంది” అని రాసి ఇచ్చారు.

1899వ సంవత్సరంలో అనుచరుడైన పళని స్వామితో కలసి విరూపాక్ష గుహకు మకాం మార్చారు. తరువాత కాలంలో సంస్కృత విద్వాంసుడు, గొప్ప తపస్వి అయిన కావ్యకంఠ గణపతి ముని, వెంకట్రామన్‌ను దర్శించి, ఆయన వద్ద నుండి ఉపదేశం పొంది కొన్ని సంస్కృత శ్లోకాలు ఆశువుగా చదివి వినిపించారు. అప్పుడే వెంకట్రామన్‌కి

"భగవాన్ రమణ మహర్షి" అనే పేరు మార్చారు. అప్పటి నుండి భక్తులు స్వామిని రమణమహర్షి అని పిలవడం ప్రారంభించారు. తరువాత సంవత్సరాలలో అనేక మంది పాశ్చాత్యులు రమణులను సందర్శించి విశేషంగా ప్రభావితం అయ్యారు. వారిలో పాల్ బ్రంటన్, ఎఫ్. హెచ్. హంఫ్రేస్, సోమర్సెట్ వంటి వారు ముఖ్యులు. మౌనంగా, తమ చూపులతోనే వారి సందేహాలను తీర్చేవారు. పరమహంస యోగానంద, స్వామి రామదాసు వంటి యోగులు కూడా రమణులను దర్శించుకున్నారు. అలాగే ఆచార్య వినోభా భావే భారత ప్రథమ రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్, సి.రాజగోపాలాచారి తదిదర ప్రముఖులు రమణులను దర్శించుకున్నారు. ప్రఖ్యాత రచయిత శ్రీ గుడిపాటి వెంకటాచలం కూడా రమణుల శిష్యులుగా మారారు. రమణుల ఆశ్రమంలో సందర్శకులకు పరమశాంతి లభించేది. ఆశ్రమంలో ఎన్నో నెమళ్ళు, ఆవులు, లేళ్ళు, కోళ్ళు, కుక్కలు మరెన్నో ఇతర జీవులు మహర్షి సహవాసంలో జీవించేవి. జాతి, కుల, మత భేదాలు లేకుండా, అనేక మంది భక్తులు దర్శించుకునే వారు. వారిని భక్తులు సాక్షాత్తు సుబ్రహ్మణ్య అవతారంగా భావించేవారు. ఎన్నో అద్భుత సంఘటనలు వారి సమక్షంలో జరిగినా తమ ప్రమేయం ఏమీ లేదని చెప్పేవారు. చివరి రోజులలో ఎడమ చేతిపై వ్రణం పెరిగి, క్యాన్సర్ కారణంగా 14.04.1980 సంవత్సరంలో దేహాన్ని వదిలిపెట్టారు. దానికి ప్రధాన స్వభావం అయినా సమత్వం జీవకారుణ్యం లక్షణాలు భగవాన్‌లో విశేషంగా కనపడేవి వీటికి ఉదాహరణలుగా కొన్ని సంఘటనలు చెప్పుకోవచ్చు.

అరుణాచలంలో హరిజన స్త్రీలు ఉదయమే అరుణగిరి ఎక్కి మధ్యాహ్నం వరకు నిమ్మగడ్డి, కట్టెపుల్లలు యేరి, పెద్ద మోపులు కట్టేవారు. వాటిని నెత్తిమీద పెట్టుకొని ముచ్చెమటలతో పడుతూ లేస్తూ ఒకటి రెండు గంటల మధ్య తిరగి వచ్చేవారు. ముఖ్యంగా వేసవి కాలంలో నెత్తిమీద అరుణుడు, కాళ్ళకింద అరుణగిరి. ఇంక వారి తాపం, బాధ చెప్పనలవి కాదు. వాళ్ళు అంటరాని వాళ్ళు అవటం వల్ల, కొండ పైనున్న తీర్థాలలో కాళ్లు, చేతులు కడుక్కోవడానికి కూడా అర్హత ఉండేదికాదు. కరుణామయుడైన భగవాన్ వారి బాధను గమనించి, వారి కోసం పెద్ద కడవ పుచ్చుకుని తీర్థం దగ్గర ఎదురు చూస్తుండే వారు. భగవాన్ని చూడగానే ఆ స్త్రీలు గబగబా వచ్చేవారు. నెత్తిమీద మూటలు పడేసి, పమిటలు జారవిడిచి కూర్చునే వారు. అప్పుడు భగవాన్ చకచకా కడవతో వారిపై నీళ్ళు కుమ్మరించే వారు. ఆ స్త్రీలు కప్పుడు దేహాలతో పాటు, మనస్సులూ చల్లబడేవి.

భగవాన్ విరూపాక్ష గుహలో ఉండే రోజుల్లో ఒక అద్భుతం జరిగింది. ఓసారి సుమారు యాభై కోతులు "ఓ" అని ఏడుస్తూ చనిపోయిన కోతిని మోసుకుని భగవాన్ పాదాల ముందు పెట్టి ఘొల్లుమన్నాయి. భగవాన్ కరుణామయ నేత్రాలతో అంతా తిలకించి, వాటిని ఓదారుస్తున్న స్వరంతో, "పుట్టిన వాడు చచ్చిపోతాడు. చనిపోవడానికి ఏదో కారణం ఉండాలి కనుక ఇక నిమిత్తం ఏర్పడుతుంది అంతే. వివేకి మరణానికి శోకించడు" అన్నారు. భగవాన్ అమృత వాక్కులు విని అర్థమైనట్లు కోతులు శవాన్ని తీసుకుపోయాయి. రమణుల సాన్నిధ్యంలో కొన్ని సంఘటనలు సూచిస్తాయి. వాటిలో కొన్ని సంఘటనలు వివరిస్తాను.

ఒక రోజు ఆశ్రమ సర్వాధికారి నిరంజనానందస్వామి ఉగ్రాణం ఖాళీ అయిందని భక్తులందర్ని వెళ్ళిపొమ్మన్నారు. భగవాన్ ఆ సంగతి విని, "పశుపక్ష్యాదులకు ఏ ఉగ్రాణం ఉంది. మీరు ఎక్కడికి వెళ్లనవసరం లేదు. ఉండండి" అన్నారు. ఆశ్చర్యంగా ఆ రోజు తెల్లవారు జామునే ఎవరో బళ్ళపై బియ్యమూ, ఉప్పు, పప్పులు అన్నీ ఆశ్రమానికి తెచ్చారు. స్వామి సంకల్ప సిద్ధులు కదా! చిత్తూరు జిల్లాలో నివసిస్తున్న శ్రీరామలింగస్వామికి పెళ్లయిన మూడు నెలలకే శరీరమంతా కుష్టు వచ్చింది. ఎన్ని మందులు వాడినా తగ్గలేదు. 1942 డిశంబరులో ఒక స్నేహితుని ద్వారా శ్రీ భగవానుల గురించి విని, శ్రీ రమణాశ్రమానికి వెళ్ళారు. కాని వారికున్న వ్యాధి వల్ల వారు భగవాన్‌ను దర్శించడానికి ఆశ్రమవాసులు ఒప్పుకోలేదు. సరిగ్గా ఆ సమయంలో భగవాన్ సోఫాలో కూర్చొని అరుణాచలము వంక చూస్తున్నారు. అతను భగవాన్ చూస్తున్న కిటికీ ప్రక్కన కన్నీరు కారుస్తూ నిలబడ్డాడు. భగవాన్ చూపు అతనిపై

పడింది. చేతితో రమ్మని సంజ్ఞ చేసారు భగవాన్. అతను లోపలికి వెళ్లగానే, అతని తలపైన తమ హస్తాలతో నిమిరి విభూతి ఇచ్చారు. మామూలుగా భగవాన్ ఎవరినీ తాకరు. ఆనందంతో అతను భగవాన్ దగ్గర సెలవు తీసుకుని వెళ్లాడు. ఆ తరువాత మూడు మాసాల్లో అతనికి పూర్తిగా కుష్టు వ్యాధిపోయి, ఒక మామూలు మనిషిగా అందరిలో తిరగగలిగాడు.

ఆశ్రమంలో ఉంటున్న భక్తుడు సుందరం, ఆస్త్మాతో బాధపడేవాడు. ఆయనెప్పుడూ తన వ్యాధిని బాగు చెయ్యమని భగవాన్‌ని కోరలేదు. మమూలుగా, భగవాన్ పచ్చడి రుబ్బి దగ్గరున్న వారికి రుచి చూడమని కొంచెం, కొంచెం చేతుల్లో పెట్టేవారు. దానినే అందరూ ప్రసాదంలా తినేవారు. ఓరోజు అలాగే భక్తుడు సుందరంకు పెట్టి "ఇదే మందున్నారు" ఆశ్చర్యంగా ఆనాటితో ఆ భక్తుని ఆస్మా నయమైపోయింది. సర్వజ్ఞుడైన భగవాన్ ఆ భక్తుడు తన వ్యాధిని తొలగించమని భగవాన్‌ని అడగకపోయినా, తమకు తాముగా అనుగ్రహం చూపి అతని జబ్బు నయం చేసారు.

భక్తుల కోరికపై అనేక గ్రంథాలు రాసారు.
రమణుల ప్రధాన రచనలు:

1. విచార సంగ్రహము: ఇది స్వామి రాసిన మొదటి గ్రంథము. 1900 సంవత్సరలో స్వామి ఇచ్చిన ప్రశ్నోత్తరాలను నటనానంద స్వామి విచారణ సంగ్రహముగా తయారు చేశారు. ఇది యోగ విషయ గ్రంథము.
2. వివేక చూడామణి – అనువాద గ్రంథము
3. శంకరుల ఆత్మబోధ – అనువాద గ్రంథము
4. నేనెవడను.
5. అరుణాచల స్తుతి పంచకము: అరుణాచలుణ్ణి స్తుతిస్తూ వ్రాసిన భక్తిసార స్రవంతి. ఇందులో అరుణాచల అక్షరమణమాల
    అరుణాచల నవ మణిమాల
    అరుణాచల పదికము
    అరుణాచలాష్టకము
    అరుణాచల పంచ రత్నములు కలవు.
6. ఉపదేశ సారము
7. ఉన్నది నలుబది
8. ఉపదేశ మంజరి
9. ఏకాత్మ పంచకం
10. విచార మణిమాల

ఈ విధంగా అనేక రచనలను మహర్షి వారు భక్తులకు అందించారు. రమణుల వారు బోధలు చేసారు. వారు పేర్కొన్న కొన్ని నూతన సత్యాలు:
1. ఆత్మ శరీరంలో ఎదురు రొమ్ముకు కుడివైపున ఉంది. ఇది యోగశాస్త్రానికి నూతన అధ్యాయం.
2. "నేను" అనేది మహామంత్రం. ఇది ఓంకారం కన్నా శక్తివంతమైనది. ఇది భగవంతుని మొదటి నామం. ఇది మంత్ర శాస్త్రానికి మౌలికాధ్యాయం.
3. హృదయమే శక్తికేంద్రం. దీని నుండి సహస్రారానికి "అమృతనాడి" వుంది. ఇది అజ్ఞానిలో మూతపడి ఉంటుంది. ఇది తెరుచుటే మోక్షం.

4. ముక్తి అంటే వ్యక్తిత్వం నశించడం కాదు. శరీర పరిమితమైన "నేను" నశించి, పరిపూర్ణమైన "నేను"గా రూపొందటం అంటే అహంకారంలోని "కారం" పోయి "అహం" మిగలటం.

5. "నేనెవడును?" అను ప్రశ్న ద్వారా అంతర్ముఖుడవై నీ హృదయంలోని ఆత్మను అన్వేషించు.

6. భగవంతునకు శరణాగతి చెందు.

ముగింపు:

ఈవిధంగా రమణమహర్షుల వారు తమ జీవిత పర్యంతము అత్యుత్తమ మైన ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని అందించుటంతోపాటు జీవకారుణ్యాన్ని, సమత్వాన్ని ప్రదర్శించారు. మహర్షి వారి ప్రేరణతో అనేక మంది స్వదేశీయులు, విదేశీయులు కూడా ఉత్కృష్టమైన ఆత్మ జ్ఞానాన్ని పొందారు.

ఆధార గ్రంధాలు:

భగవాన్ శ్రీ రమణమహర్షుల దివ్య జీవిత మకరందము– నిమిషకవి పేర్రాజు